కర్నూలు | నంద్యాల
వార్త
6 మే 2026 బుధవారం పేజీలు 4

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను బలోపేతం చేయడం లక్ష్యం

:ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్‌రెడ్డి
డోన్ మే 5 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను మరింత బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు మంగళవారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గ్రామ పొదుపు సంఘాల వారికి బుక్ కీపర్ లకు ఫైవ్ జి స్మార్ట్ ఫోన్లో పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా గ్రామస్థాయిలో భారత్ దర్శకత వేగం మరియు సమర్థత పెరుగుతుందని తెలిపారు స్మార్ట్ ఫోన్ వల్ల బుక్ కీపర్ లు పనితీరును గనినీయంగా మెరుగు ప్రస్తాయని తెలిపారు డిజిటల్ పద్ధతిలో పనులు నిర్వహించడం వల్ల సేవలో వేగవంతం కావడంతోపాటు ప్రజలకు

ప్రయోజనాలు సకాలంలో చేరే అవకాశం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మహిళ సాధికారతకు అత్యంత ప్రాధన తీస్తుందని స్వయం సహాయక సంఘాలు బలోపేతం ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారెందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు డిజిటల్ వల్ల బ్యాంకింగ్ సేవలను సులభంగా వినియోగించుకోవడానికి సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ప్రతి లబ్ధిదారులు చేరాలా బుక్ కీపర్లు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేయాలని అందించిన సాంకేతిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి అని తెలిపారు ఇలాంటి అవకతవకలకు చోటు చేసుకోకుండా బుక్ కీపర్లు మరింతగా జాగ్రత్తగా బాధ్యతతో వ్యవహరించాలని పేర్కొన్నారు స్వయం సహాయక సంఘాలు ద్వారా మహిళలు మరియు యువత వ్యాపార అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా స్వయాభివృద్ధినీ సాధించాలని ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ సీనియర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

మహిళల భద్రతపై..
అవగాహన సదస్సు..!

: మీ రక్షణ.. మా బాధ్యత కార్యక్రమంలో మహిళలకు చట్టాలు, భద్రతాపై సూచనలు..: ఎస్పీ

ఆలూరు మే 5, ప్రభాతవార్తః

ఆలూరు మండల కేంద్రంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మీ రక్షణ మా బాధ్యత" పేరుతో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, సైబర్ నేరాలు, సామాజిక భద్రత అంశాలపై చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం వేదికైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ మహిళల రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని స్పష్టం చేశారు. వేధింపులు, గృహహింస, ఈవ్ టీజింగ్, సైబర్ మోసాలు వంటి ఘటనల్లో మహిళలు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. చట్టాలపై సరైన అవగాహన పెరిగితేనే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ మహిళలు శక్తి యాప్‌ను వినియోగించుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా సహాయం పొందవచ్చని వివరించారు. అలాగే 112, 181, 1098, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాధాన్యతను తెలియజేస్తూ, ప్రతి మహిళ వీటిని గుర్తుంచుకోవాలని సూచించారు. పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని, ముఖ్యంగా సోషల్ మీడియా మోసాలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ లు రవిశంకర్, శ్రీనివాస్ నాయక్, రెడ్డి, సిడిపిఓ నర్సమ్మ, ఎస్సై లు మన్మథ విజయ్, ఈశ్వరరావు, దిలీప్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు ఉత్సాహంగా హాజరై భద్రతా చర్యలు, చట్టపరమైన సహాయంపై సమగ్ర అవగాహన పొందారు. ఈ సదస్సు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భద్రతపై సమాజంలో మరింత చైతన్యం తీసుకువచ్చింది.

అభివృద్ధి పనులకు.. ప్రారంభోత్సవాలు..!

కొలిమిగుండ్ల, మే 5, ప్రభాతవార్తః

కొలిమిగుండ్ల మండల పరిధిలోని హనుమంతుగుండం పెద్దచెరువులో 13 ప్రొక్కులైన్లతో 23 కిలోమీటర్ల కాల్వను ప్రారంభించారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సొంత నిధులతో ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం బందార్లపల్లె చెక్‌పోస్టు వద్ద ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌కు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్థల పరిశీలన చేశారు. అనంతరం గోర్‌మాన్‌పల్లి గ్రామంలో మంత్రి బీసీ రూ.9 లక్షల సొంత నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను, అదేవిధంగా గ్రామంలోని అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర ్భంగా అల్ట్రాటెక్ అధికారులు మంత్రికి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పెట్నికోటలో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. సాయంత్రం కొలిమిగుండ్లలో జరిగే రథోత ్సవ కార్యక్రమాన్ని ఆయన చేతులమీదుగా లాగి ప్రారంభించారు. ఈకార్య క్రమంలో కొలిమిగుండ్ల మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, బిఆర్ లక్ష్మీరెడ్డి,

నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు శివారెడ్డి, అంబటి వివేకానందరెడ్డి, జి.ఉశేన్‌రెడ్డి, కామినిని కృష్ణా రంగారెడ్డి, తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భార్యను గోడ్డలితో.. నరికి చంపిన భర్త..!

క్రిష్ణగిరి,మే5,ప్రభాతవార్త

మండల పరిధిలోని బోయబొంతిరాళ్ల గ్రామంలో మంగళవారం రోజు గ్రామానికి చెందిన కురువ పాపారాయుడు మద్యం సేవించి భార్య పద్మావతి(34) పై గొడ్డలిపై దాడి చేసి నరికి చంపిన సంఘటన చోటుచేసుకున్నది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు పాపారాయుడు భార్య పద్మావతొశీలంపై అనుమానం పెంచుకొని ఉదయం 7గంటల సమయాన అతిగా మద్యం సేవించి భార్యతో గొడవ పెట్టుకున్నాడు.గొడ్డలితో తల వెనుకభాగం నరకడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలుది బేతంచెర్ల మండలం,తవిసికొండ గ్రామం గత 18సంవత్సరాల క్రితం పాపారాయుడు కిచ్చి వివాహం చేశారు.వీరికి కూతురు ఉంది.మృతురాలు తండ్రి యంవెంకటరా ముడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

: మంత్రి టీజీ భరత్ గుప్తా

కర్నూలు హాస్పిటల్ మే 5 ప్రభాతవార్త :

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ గుప్తా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నెం ధర్మవరం సుబ్బారెడ్డి హాజరయ్యారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. తెనాలికి చెందిన మహిళపై దాడి ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి, పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణం, ఉద్యోగాలు, వైద్య సహాయం వంటి వివిధ సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. అన్ని సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

కర్నూలు మున్సిపల్, మే 5, ప్రభాతవార్తః

నగరంలోని ఆశోక్‌నగర్‌లో నీటి శుద్ధి కేంద్రంలో 60 మిల్లి మీటర్ల డయావాల్ మరమ్మత్తులు చేపట్టిన కారణంగా బుధవారం వివిధ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మంగళవారం తెలిపారు. ధర్మపేట, చల్లా కాంపౌండ్, గాంధీపార్కు, మున్సిపల్ ఆఫీస్, ఖదక్‌పూర, ఆశోక్‌నగర్, ఓల్డ్ బస్టాండ్ ఏరియా, వన్‌టౌన్, బాస్కర్‌నగర్, బంగారుపేట, కొత్తపేట, ప్రకాష్‌నగర్, విట్టల్‌నగర్, కెఇ మాదన్న నగర్, బుధవారపేట, జోహరాపురం, ఎన్‌సీసీ క్యాంటిన్ ఏరియా, బి క్యాంపు, అబ్బాస్‌నగర్, ఓల్డ్ కల్లూరు, ఎస్‌ఏపీ న్యూ బస్టాండ్ ఏరియా, లేబర్ కాలనీ తదితర ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. గురువారం నుండి నీటి సరఫరా యధావిధిగా కొనసాగుతుందని ప్రభావిత ప్రాంతాల ప్రజలు గమనించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల

డోన్, మే 5, ప్రభాతవార్త :

వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని మంగళవారం టిడిపి పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో చలివేంద్రం కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి పోతూ ఉంటారు ప్రజల కోసం దాహాన్ని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని పట్టణ అధ్యక్షుడిని రాఘవేందర్ గౌడ్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డే వీరాంజి సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీరాములు అన్వర్ భాష యాపదిన్నె రంగన్న కొచ్చేరువు అశోక్ తదితరులు పాల్గొన్నారు

60 రోజుల్లో 3.40 లక్షల టన్నుల.. చెత్తశుద్ధీకరణ

- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు మున్సిపల్, మే 5, ప్రభాతవార్తః

నగరానికి సంబంధించి ఏళ్ళతరబడి పేరుకున్న వ్యర్థాల కొండలను రానున్న 60 రోజుల్లో తొలగించి శుద్ధీకరణ చేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం ఆయన జోహరాపురం, గార్గేయపురం డంపు యార్డుల్లో బయోమైనింగ్ పనులను పరిశీలించారు. జోహరాపురం డంప్ యార్డులో 40 వేల టన్నుల చెత్తను ఈనెలాఖరులోగా గార్గేయపురం డంప్ యార్డులో సుమారు 3 లక్షల టన్నుల చెత్తను వచ్చే నెలాఖారులోగా పూర్తిచేయాలని గుత్తేదారులకు అదేశించారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే ఈపనులు పూర్తిచేయాలని సూచించారు. వేస్ట్ టు ఎనర్జీ

పా ్లంట్ మెటీరియల్ రికవరీ ఫెసిలిటి (ఎంఆర్‌ఎఫ్) ప్లాంట్ల నిర్మాణాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. గార్గేయపురం డంప్‌యార్డులో వీధి కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలను పునఃప్రారంభించాలని నూతన కేంద్రాన్ని సైతం వినియోగించి ప్రతిరోజు 32 శునకాలకు శస్త్రచికిత్స చేయాలని అదేశించారు. పరిసరాల శుభ్రతలో రాజీపడొద్దని, మొక్కలను పెంచి పచ్చదనం పెంపొందించాలని సూచించారు. అంతకు ముందు 11వ శానిటేషన్ డివిజన్‌లో ఐటీసీ కూడలి వద్ద మస్టర్ తనిఖీచేశారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, ఎస్‌ఈ రమణమూర్తి, డిఈఈ పవన్‌కుమార్‌రెడ్డి, ఏఈ వైష్ణవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఎంజల్ ప్రణీత, శివశంకర్, శ్రీనివాసులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు గడ్డివాములు..
రెండు గుడిసెలు దగ్ధం..!

- రూ.10 లక్షల ఆస్తి నష్టం
హాలహర్వి, మే 05, ప్రభాతవార్త;

మండలంలోని గూళ్యం గ్రామంలో మంగళవారం మధ్యాహ్న సమయంలో నాలుగు గడ్డివాములు, రెండు గుడిసెలు దగ్ధమయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు రూ.10 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గూళ్యం గ్రామానికి చివరిలో లింగప్ప, చిదానంద రైతులకు నాలుగు గడ్డివాములు, గాదిలింగప్ప, మల్లికార్జునలకు చెందిన రెండు గుడిసెలు గ్రామశివారులో ఉన్నాయి. ఆకస్మి కంగా గుడిసెలపై మంటలు వ్యాపించడంతో గుడిసెల్లో ఉన్న గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటలు భారీ ఎత్తున వ్యాప్తి చెందాయి. గుడిసెల్లో ఉన్న పిల్లలు కేకలు వేసుకుంటూ బయటకు పరుగులు తీశారు. గ్యాస్ సిలిండర్లు పేలడంతో గుడిసెలు పక్కన ఉన్న నాలుగు గడ్డివాములపై మంటలు చెలరేగాయి. దీంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. వెంటనే ఆలూరు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు రెండు గుడిసెలు, నాలుగు గడ్డివాములు కాలిపోయి బూడిదయ్యాయి. గుడిసెల్లో ఉన్న నిత్యావసర సరుకులు, బట్టలు తదితర వస్తువులు కాలిపోయాయి. దాదాపు రూ.10 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వీఆర్వో రాఘవేంద్రస్వామి ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.

డ్రోన్ సిటీ పనుల్లో.. వేగం పెంచాలి

: నిర్మాణ పనులపై ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ సమీక్ష
కర్నూలు, మే 05, ప్రభాతవార్త :

డ్రోన్ సిటీ ఏర్పాటు కోసం చేపడుతున్న పనుల్లో స్పష్టమైన పురోగతి తీసుకురావాలని ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఓర్వకల్లు మండలం చింతలపల్లి గ్రామంలో కొనసాగుతున్న డ్రోన్ సిటీ నిర్మాణ పనులను ఇంచార్జి కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భూసేకరణ ప్రక్రియతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాల పనుల పురోగతిని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సమీక్షించారు. డ్రోన్ తయారీ, టెస్టింగ్, పరిశోధనలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను నిర్దిష్ట గడువులోగా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనులు అంతరాయం లేకుండా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. డ్రోన్ సిటీ ప్రాజెక్టు జిల్లాలో పారిశ్రామి కాభివృద్ధికి కీలకంగా మారే అవకాశముందని, అందుకు అనుగుణంగా ప్రతి దశలో సమర్థవంతమైన

అమలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు తహసిల్దార్ విద్యాసాగర్, ఏపీఐఐసీ డీఈ సందీప్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పేదలకు అండగా.. ముఖ్యమంత్రి సహాయనిధి

కొత్తపల్లి, మే 5, ప్రభాతవార్తః

ఆరోగ్యసమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని నందికొట్కూరు శాసన సభ్యుడు గిత్తా జయసూర్య అన్నారు. ఆయన మంగళవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల, ఎర్రమఠం, శివపురం, గోకవరం, ఎదురుపాడు గ్రామాలకు చెందిన కుమ్మరి రామకృష్ణకు రూ.3,07,027లు దండా గాయత్రికి రూ.76,965 లు చాకలి పెద్దశివుడుకు రూ.25,166, బోయ సూర్యనారాయణకు రూ.40,350లు, కుమ్మరి జ్యోతికి రూ.37,724లు, చిన్నమౌలిలాకి రూ.23,684లు, బోయ శ్రీదర్‌కు 32,000లు, ఇశ్రమను బుచ్చయ్యకు 40,100లు, తెలుగు సుల్తాన్‌కు రూ.46,084లు మొత్తం రూ.6,29,100 లు విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్,



నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర ్భంగా శాసన సభ్యుడు జయసూర్య మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని భరోసా ఇచ్చారు. వైద్యచికిత్సల కోసం పేదలు చేసే ఖర్చును ప్రభుత్వం చెల్లించడంపై అనేక కుటుంబాలపై ఆరి ్థకభారం తగ్గుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు, పగిడ్యాల మండల టీడీపీ పలుచాని మహేశ్వర్‌రెడ్డి, అయా గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నేను ప్రెస్ మీట్లు పెడితే బాధితుల.. ఇంట్లో డబ్బుల వర్షం కురుస్తుంది

: తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం ..

ఆదోని, మే 05,ప్రభాతవార్త
ప్రతినిధి :



వైకాపా ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి హయాంలో అవినీతి జరిగిందని నేను ప్రెస్ మీట్లు పెట్టినా.. వాయిస్ రికార్డింగులు పంపినా.. పత్రికా ప్రకటనను ఇచ్చినా.. రాత్రికి రాత్రి బాధితుల ఇంట్లో డబ్బుల వర్షం కురుస్తుందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తన కార్యాలయంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు వారు మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం జగనన్న కాలనీలో జరిగిన అవినీతిపై బాధితుల తనతో చరవాణిలో మాట్లాడిన ఆడియోలను సోషల్ మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న విషయం నియోజకవర్గ ప్రజలకు తెలిసిన విషయమేనన్నారు ఈఅవినీతి మరకను కడుక్కోవడం కోసం బాధితుల ఇంటి చుట్టూ సుమోలు ,కార్లలో వైకాపా శ్రేణులు తిరిగి వారితో బేరసారాలు జరిపి కొంత మొత్తంలో ముట్టజెప్పారన్నారు. వినకపోతే మళ్ళీ వచ్చేది మా ప్రభుత్వమే నంటు బెదిరించి వారితో ప్రెస్‌మీట్ నిర్వహించారన్నారు. ఇక్కడే వారు అసలు పొరబాటు చేశారన్నారు. ఇది రెండు రోజుల క్రితం ఆడియో కాదు..? రెండేళ్ల క్రితం అని చెప్పించారు కానీ.. జగనన్న కాలనీ విషయంలో తప్పు జరగలేదు, మాడబ్బులు ఎవరు తీసుకోలేదని చెప్పించ ేలేక పోయారన్నారు. కాగా బసప్ప అనే సామాన్య రైతుకు కుమారులు ఐదుగురు ఉంటే ఒక్కరితోనే మాట్లాడించారని మిగతావారు ఎక్కడా అంటూ ప్రశ్నించారు .భవిష్యత్తులో వారు సైతం ఎదురుతిరిగి బయటకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై పెదవి విప్పుతారన్నారు .ఏదిఏమైనా తాను ఎల్లపుడు ప్రజాపక్షమేనని తాను మాట్లాడిన ప్రతిసారి బాధితులకు న్యాయం జరుగుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. చేసిన అవినీతి ,పాపాలు భయంతోనో, భెదిర్నిపుతోనో ,డబ్బులతోనో బాధితులతో తప్పించుకున్నా ప్రజా క్షేత్రంలో తప్పించుకోలేరన్నారు .

ఉమ్మడి కర్నూలు జిల్లా " కురువ" విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల దరఖాస్తులు ఆహ్వానం..

కర్నూలు సిటీ, మే 5, ప్రభాతవార్త : కర్నూలు నగరం లోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం ఉదయం కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘము ఆధ్వర్యంలో కురువ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ఇవ్వవలెనని తీర్మానించడమైనది. ఈ ఏడాది 202526 నందు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం వారు పురస్కారాలకు ఆహ్వానం పలుకుతన్నట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం గౌరవాధ్యక్షులు కె. కిష్టన్న, జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న,ప్రధాన కార్యదర్శి ఎం.

కె.రంగస్వామి ఉపాధ్యక్షులు బి.వేంకటేశ్వర్లు, పెద్దపాడు ధనుంజయ కోశాధికారి కె.సి. నాగన్న సహాయ కార్యదర్శి బి. సి. తిరుపాల్, నగర కార్యదర్శి బి. రామకృష్ణ పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసులు మాట్లాడుతూ పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు 500 పైగా, ప్రైవేటు పాఠశాలల్లో చదివిన వారు 550 పైన మార్కులు వచ్చిన వారు, అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రభుత్వ కళాశాల లో చదివిన విద్యార్థులు 850 మార్కులు, ప్రైవేటు కళాశాల చదివిన విద్యార్థులు 900 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులు తమ మార్కుల మెమోను, కులం సర్టిఫికెట్,జిరాక్స్ కాపీని తేదీ: 10052026 లోగా ఈ క్రింద తెలిపిన వాట్సప్ నెంబర్లకు 9440756199, 9032741194 పంపగలరు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10 వ తరగతి లో 550 మార్కులు సాధించిన బాలికల కు 10 మందికి ఉచిత భోదన సౌకర్యం కల్పిస్తానని శ్రీ మేధ జూనియర్ కాలేజీ కరెస్పాండెంట్ కె. రాము మాట్లాడుతూ గత సంవత్సరం 10 వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన 4 గురు బాలికల కు నగరం లో కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీ మేధ జూనియర్ కాలేజీ లో ఉచిత భోదన సౌకర్యం కల్పించగా.కే.దీపిక (ఎంపీసీ) 453/470, కె.ప్రియాంక (బైపీసీ)436 /470, .కే వాణి (ఎంపీసీ) 410 /470మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ కే రాము తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కె. మద్దిలేటి, నగర సంఘం కోశాధికారి కె. వెంకటేశ్వర్లు, కె. చిన్న, కె. శివ, పాల్గొన్నారు.

భారీ జనసమూహం నడుమ రథోత్సవం

కొలిమిగుండ్ల, మే 5, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం భారీ జనసమూహం నడుమ రథోత్సవం నిర్వహించారు. ఈరథోత్సవ ప్రారంభాన్ని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కొబ్బరికాయకొట్టి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. గత 8 సంవత్సరాల నుండి తిరునాల జరగనందున గ్రామంలోని ప్రజలందరు తమ బంధువులను

భారీగా పిలుచుకోవడం ద్వారా అశేషజనాల మధ్య రథోత్సవం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం కొలిమిగుండ్ల గ్రామపెద్దల మధ్య డప్పువాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈతిరునాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో గట్టి భద్రత ఏర్పాట్లు నిర్వహించారు. రథోత్సవానికి మండలంలోని చుట్టువున్న గ్రామస్థులందరు పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యోగా ద్వారా పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం

కర్నూలు విద్య, మే 5, ప్రభాతవార్తః యోగా ద్వారా పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై వారం రోజుల పాటు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు తెలిపారు. రాయలసీమ యూనివర్శిటి, నంద్యాలకు చెందిన రాంపర్తి రామా అకాదమి అఫ్ యోగిక్ సైన్సెస్ వారి సంయుక్త భాగస్వామ్యంతో ఈనెల 6 నుండి 13వ తేది వరకు నంద్యాలలోని భవనాశి యోగా సెంటర్ టెక్కెలో రెసిడెన్షియల్ విధానంలో ఈకార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. శిబిరంలో యోగా, ధ్యానానికి సంబంధించిన అంశాలతో పాటు శ్లోకాలు, విద్యా విలువలు, కథలు చెప్పడం, ఒప్పంద చర్చలు ఆట పాటలతో పాటు వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొడం ద్వారా పిల్లలకు ఆటవిడుపుగా ఉండడంతో పాటు వారి మానసిక శారీరక, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వివరాలకు కార్యక్రమ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న రాయలసీమ యూనివర్శిటి యోగా కో ఆర్డినేటర్ డా.బి కవిత (7981750450), రాంపర్తి రామా అకాడమీ ఆఫ్ యోగిక్ సైన్సెస్ నంద్యాల కార్యదర్శి జి దామోదరకుమార్‌రెడ్డి (8919771823), ప్రిన్సిపాల్ జి లక్ష్మీదేవి (7396962838)లను సంప్రదించవచ్చని తెలిపారు.

నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ మండల కన్వీనర్

- సమన్వయంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయండి

బేతంచెర్ల, మే 5, ప్రభాతవార్తః రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య మంగళవారం మరా ్యదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి మండలంలోని రాజకీయ పరిస్థితులను అడిగితెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందుతున్న తీరు వాటి పట్ల ప్రజల స్పందనపై ఆరాతీసినట్లు తెలిపారు. అన్నివర్గాలతో సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి పనిచేయాలని దిశానిర్దేశం చేసినట్లు యల్ల నాగయ్య తెలిపారు.

పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అమ్మకాలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు విద్య, మే 5, ప్రభాతవార్తః వేలకు వేలు రేట్లు పెట్టి పాఠ్యపుస్తకాలు పాఠశాలల్లోనే అమ్ముతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్

చేశారు. ఈసందర్భంగా మంగళవారం వారు డిఈవో కార్యాలయంలోని ఏడికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాహక్కుచట్టాన్ని తుంగలో తొక్కుతూ విద్యాశాఖ అధికారులు ఎంతచెప్పినా ఏమాత్రం పట్టించుకోకుండా యద్దేచ్ఛగా విద్యావ్యాపారంతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్ పాఠశాలల్లో అమ్ముతున్నారని అవికూడ తక్కువ రేట్లు దొరికెటువంటి వాటిని కూడ రూ.5 వేలు మొదలుకొని రూ.15 వేల వరకు అమ్ముతున్నారని దీన్ని వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడుతున్నాయని పేర్కొన్నారు. గతంలో డిఈవో, ఎంఈవోలకు అనేమార్లు విన్నవించినా, ప్రత్యక్షంగా ఉన్నటువంటి పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను చూపించినా అప్పుడున్న అధికారులు ఆ పాఠశాలలకు చలాన్లు వేసి చేతులు దులుపుకున్నారని, ఇప్పటికి పాఠశాలల్లో ఎలాంటి మార్పురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అభి, టి ఆశోక్, నాయకులు ఆరవిందు, నాని, పాల్గొన్నారు.

వారం రోజులో డంప్ యార్డు రస్తాకు..

: సర్వే పనులు త్వరగా చేయండి.. : జంగిల్ క్లియరెన్స్ పనులు వేగవంతంగా చేయండి.. : మున్సిపల్ అధికారులు త్వరగా పనులు వేగవంతం చేయాలి... : శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి..

ఆత్మకూరు, మే 5, ప్రభాతవార్తః పురపాలక సంఘంలో ఎన్నో సంవత్సరాల నుంచి సమస్య ఆత్మకంగా నిలిచిన డంపు యార్డు పనులను వారం రోజుల్లో వేగవంతంగా జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు మంగళవారం పట్టణంలోని వడ్ల రామాపురం రాస్తా సమీపంలో డంపు యార్డు రస్తా సమస్యను పరిశీలన చేశారు అనంతరం ఆత్మకూరు పురపాలక సంఘం కమిషనర్ బేబీ, తోపాటు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మండల సర్వేరు రాజశేఖర్ తో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారి రామకృష్ణ తో కలిసి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు వారం రోజుల్లో డంపు యార్డుకు వెళ్లే రహదారి పనులను సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు వీరి వెంట శ్రీశైలం నియోజకవర్గం టిడిపి యువ నాయకులు సమన్వయకర్త వై. యుగంధర్ రెడ్డి, టిడిపి మండల సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, పట్టణం ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు పటాన్ నాగూర్ ఖాన్, మండల అధ్యక్షుడు రవీంద్రబాబు మండల ఉపాధ్యక్షుడు షేక్ నబి, రైతులు మైనార్టీ నాయకులు టిడిపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య సంబంధాలు బలోపేతం

కర్నూలు విద్య, మే 5, ప్రభాతవార్తః పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తు ఉపాధి అవకాశాలు పెంచడం, స్వయం ఉపాధిని ప్రోత్సహించడం ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయని రాయలసీమ విశ్వ విద్యాలయ ఆచార్య వి వెంకటబసవరావు తెలిపారు.

మంగళవారం రతన్ టాటా ఇనో ్నవేషన్ హబ్ మధ్య అవిష్కరణలు, ఇన్నోవేషన్ మొదలైన అంశాల విషయంలో ప్రోత్సహించేందుకు ఒక అవగాహన కుదుర్చుకున్నట్లు వీసీ తెలిపారు. ఒప్పందంలో భాగంగా స్టార్టప్ ఇన్క్యూబేషన్, మెంటరింగ్ సపోర్ట్, ఇనో ్నవేషన్, ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, నైపుణ్యాభివృద్ధి సామర్థ్యవృద్ధి కార్యక్రమాలు ఉమ్మడిగా నిర్వహించబడతాయన్నారు. ఈఒప్పందాల ద్వారా విద్యార్థులు పరిశోధకులు ఔత్సాహిక యువ వ్యవస్థాపకులకు కొత్త అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చిడి చేసుకునేందుకు అవసరమైన మార్గదర్శకత్వం సాంకేతికసహాయం, పెట్టుబడి అవకాశాలపై అవగాహన పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.విజయకుమార్ నాయుడు, ఇనో ్నవేషన్ కో ఆర్డినేటర్ డా.జి రేణుక, అనంతరపురం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తరుపున సీఈవో డా.హాఫీజ్ బాషా పరమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఖరీఫ్‌లకు తుంగభద్ర నుంచి సంపూర్ణంగా నీరు

హొళగుంద, మే 05, ప్రభాతవార్త; తుంగభద్ర డ్యాం గేట్లు బిగింపు విజయవంతంగా పూర్తయ్యిందని, వచ్చే ఖరీఫ్‌లకు తుంగభద్ర నుంచి సంపూర్ణంగా నీరు అందు తాయని తుంగభద్ర ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ-1 చైర్మన్ మిక్కిలినేని వెంకటశివప్రసాద్, మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్ తెలిపారు. మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఈ విజయాన్ని సాధించగలిగామన్నారు. గత ఏడాది భారీ వరదల కారణంగా తుంగభద్ర డ్యాం 19వ గేటు దెబ్బతినడం పెద్ద మొత్తంలో నీరు వృథాగా వెళ్లిపోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని నిపుణులను అక్కడికి పంపించి విజయవంతంగా అప్పుడు 19వ గేటును బిగించడం జరిగిందన్నారు. నేడు కొత్త గేట్లను అమర్చి ఎటువంటి సమస్య లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నాయకులు వేణుగోపాల్, బాబి, విజయ్, గోపి, మహబూబ్‌బాషా, అల్తాఫ్, బషీర్ పాల్గొన్నారు.

పాలిసెట్ ఫలితాల్లో ఆల్ మదీనా కోచింగ్ ప్రభంజనం

నందికొట్కూరు, మే 5, ప్రభాతవార్త: పట్టణంలోని ఆల్ మదీనా కోచింగ్ సెంటర్ విద్యార్థులు మంగళవారం వెలువడిన పాలిసెట్ ఫలితాలలో తమ ప్రతిభను చాటారు. బి.షణ్ముఖ అనే విద్యార్థి 99 మార్కులు 2867 వ ర్యాంక్ సాధించాడని ఆల్ మదీనా కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ పి.తస్లీమ్ ఫిర్దౌస్ తెలిపారు. మొత్తం 35 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొనగా అందరు ఉత్తీర్ణులై 100 శాతం సాధించారని ఆమె తెలిపారు. మంచి ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ అభినందించారు.

మార్కెట్ యార్డ్‌లో బీజేపీ విజయోత్సవాలు

కర్నూలు అర్బన్, మే 5, ప్రభాతవార్త : నిన్న ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ పార్టీ విజయాన్ని పురస్కరించుకుని కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ జయశ్రీ యాదవ్ ఆధ్వర్యంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయశ్రీ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ సాధించిన విజయాన్ని స్వాగతిస్తూ, దేశ అభివృద్ధికి ఇది మంచి సూచికగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గాండ్ల శ్రీధర్, టీడీపీ నాయకులు కె. ఏసన్న పాల్గొన్నారు.

గుడికల్ చెరువులో గుర్రపు టెక్క తొలగించాలని డిమాండ్ సిపిఐ(ఎంఎల్)

: న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా..

ఎమ్మిగనూరు టౌన్, మే 5, ప్రభాతవార్త: ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్ చెరువులో గుర్రపు టెక్క (వాటర్ హ్యాసింత్) మరియు ఇతర పిచ్చి మొక్కలతో పూర్తిగా కప్పబడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చెరువు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి ఎస్. రాజు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు యేసేపు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బి. మహేంద్ర బాబు మాట్లాడుతూ గుడికల్ చెరువుకు ఎల్ఎల్‌సీ కాలువ ద్వారా నీరు సరఫరా అవుతుండగా, కాలువ నుంచి కొట్టుకువచ్చే మృత జంతువులు, ఇతర వ్యర్థాలు చెరువులోని గుర్రపు టెక్కలో ఇరుక్కుపోతున్నాయని తెలిపారు. దీనివల్ల చెరువు పరిసరాల్లో దుర్వాసన వ్యాపించి, దోమల పెరుగుదల అధికమై గుడికల్ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిధంగా, ఇదే చెరువు నీటిని ఎమ్మిగనూరు పట్టణానికి సరఫరా చేస్తున్న నేపథ్యంలో నీటి నాణ్యతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ నీటిని ఉపయోగించడంలో ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. కావున సంబంధిత ఇరిగేషన్ శాఖ, పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి చెరువులోని గుర్రపు టెక్క మరియు పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి, చెరువు శుభ్రపరిచే పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు హనీఫ్, జయన్న, ఎం. ఖాజా, షఫీ, బాషా, ఓంకార్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మన నగరం మన బాధ్యత కార్యక్రమం

కర్నూలు హాస్పిటల్, మే 5, ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొరకంచి రవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మన నగరం మన బాధ్యత కార్యక్రమం 13వ రోజు 1వ వార్డులోని రామరావు గేట్, రంగారెడ్డి గేట్, ఖండేరి, చేపలగేరి ప్రాంతాల్లో కొనసాగింది. స్థానిక ప్రజలను కలుస్తూ వార్డు అభివృద్ధిపై వారి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా కొరకంచి రవి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల మధ్యకు వెళ్లి సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా లేదా అన్నది తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా వినడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు ఇంచార్జి భాస్కర్, ఆనంద్, జి.శ్రీధర్, సుంకన్న, కిరణ్, షేక్ మున్వార్, రామకృష్ణ బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

11 కె.వి విద్యుత్‌లైన్‌ను ఇంటిస్థలాలపై నాటవద్దు

క్రిష్ణగిరి, మే 5, ప్రభాతవార్త : 11 కె.వి విద్యుత్‌లైన్‌ను ఇంటిస్థలాలపై నాటవద్దని కోయిలకొండ గ్రామానికి చెందిన దళితులు ట్రాన్స్‌కో అధికారులను కోరారు. మంగళవారం రోజు వారుపాత్రికేయులతో మాట్లాడుతూ గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 24గంటలు కరెంటు ఉండాలని ఉద్దేశ్యం తో విద్యుత్ పనులు చేపట్టుచుంటే కొందరు అధికారులు ప్రజలు ఇబ్బందులు కలిగే విధంగా విద్యుత్ లైన్‌ను తీసుకొని పోవుచున్నారు. ఈ విషయంను మండలంలోని అందరు ట్రాన్స్ కో అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లామన్నారు. ఆర్.డి.యస్ పనులను అదికారులు, కాంట్రాక్టర్లు ఇష్టారీతిగా పనులు చేస్తున్నారన్నారు. 11కె.వి విద్యుత్‌లైన్ అడ్డదిడ్డంగా ఉంటే దాని పరిమాణాలు తీవ్రంగాఉంటాయి. దానిని ఏమాత్రం టచ్ చేసిన మాడిమసై పోతారు. అంతటి ప్రమాదకమైన వాటిని గ్రామస్తులు ఇబ్బందులు ఏమాత్రం దృష్టిలో పెట్టుకోకుండా ఏకపచ్చంగా తీసుకొని పోవుచున్నారని దళిత కాలనీకి చెందిన శీలప్ప, క్రిష్టన్న, రామకృష్ణ, రాముడు, సుదర్శన్, సురేశు, వెంకటేశు, నాగేశు, క్రిష్ణమూర్తి, చిన్నమోహన్ తదితరులు వాపోయారు. ఇప్పటికైన ఉన్నాతాదికారులు స్పందించి ప్రజలకు ఏమాత్రం ఇబ్బందులు కలుగకుండా విద్యుత్‌లైన్‌ను తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

శతాధిక వృద్ధుడు మృతి

గడివేముల, మే 05, ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేములకు చెందిన లవంగాల మహబున(109) అనే వయోవృద్ధుడు అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందాడు.ఆయన గ్రామంలోనే కురువృద్ధుడు. లవంగాల మాబుసకు 11 ఎకరాల భూమి ఉండగా, కొంతకాలం వరకు వ్యవసాయం పనులు నిర్వహించారు. లవంగాల మహబూస భార్య రమీజాబి 15 ఏళ్ల క్రితం మృతి చెందింది. నిన్న మొన్నటివరకు ఆయన పనులు ఆయనే చేసుకుని ఆరోగ్యంగా ఉన్నాడు. కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై సోమవారం రాత్రి మృతిచెందాడు. లవంగాల మహబూస మృతి పట్ల గ్రామస్తులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలోనే కురువృద్ధుడని, ఆరోగ్యంగా ఉంటూ ఆప్యాయంగా అందరినీ పలకరించేవారని గ్రాసమ్తులు తెలిపారు.

కొరపోలూరులో ఆలయ భూములకు వేలంపాటలు

గడివేముల, మే05, ప్రభాతవార్త; మండలంలోని కొరపోలూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ రామ లింగేశ్వర, చెన్నకేశవ, ఆంజనేయ, లింగమయ్యస్వామి దేవస్థానములయొక్క 63.61ఎకరాల భూములు కౌలుకు నిర్వహించడానికి మంగళవారంనాడు వేలం పాటలు నిర్వహించారు. గత సంవత్సరం 11,48,000 ఆదాయం రాగా, ప్రస్తుత సంవత్సరం 11,58,500 ఆదాయం వచ్చిందని గత ఏడాది ఆదాయంతో పోలిస్తే రూ.10,500 ఆదాయం పెరిగిందని పర్యవేక్షణాధికారి వి.గోపి, దేవాలయాల కార్యనిర్వహణాధికారి టి.హనుమంతరావు తెలిపారు. గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

డాక్టర్ ముందుస్తు సంతకం పై విచారణ

-అడిషినల్ డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్

గోనెగండ్ల, మే 5, ప్రభాతవార్త : గోనెగండ్లలో ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ రెండు రోజుల ముందే అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకం చేసినట్లు జిల్లా అధికారులకు సామాజిక మద్యమాలలో గుట్టు రట్టు కావడంతో మంగళవారం విచారణ నిమిత్తం గోనెగండ్లకు వచ్చినట్లు అడిషినల్ డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్ తెలిపారు.గోనెగండ్ల వైద్యురాలు సోమవారం చేయాల్సిన సంతకం శనివారంమే చేసినట్లు రిజిష్టర్ కాపి కాస్తా సామాజిక మాధ్యమాలల్లో వైరల్ అయింది.ఈ నేపద్యంలో వైద్యురాలిపై విచారణ చేసి నివేధిక తయారు చేసి ఇవ్వాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినట్లు భాస్కర్ తెలిపారు. అందులో బాగంగానే సోమవారం వార్త దినపత్రిక యందు డాక్టరమ్మ...ముందు చూపు అన్న శీర్షిక ప్రచురితమైన కథనంకు జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించారు.వైద్యురాలు ముందుస్తు సంతకం పై విచారణ చేసి నివేధిక తయారు చేసి పంపాలని మంగళవారం అడిషినల్ డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్‌ను గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.దీంతో ఆయన గోనెగండ్ల ఆసుపత్రికి చెరుకొని అటెండెన్స్ రిజిష్టర్‌ను పరిశీలించారు.అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యురాలితో మాట్లాడి నివేధిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని అన్నారు.అలాగే వైద్యురాలిపై తమ అభిప్రాయాలు తెలిపేవారు వ్రాతమూలకంగా ఇవ్వచ్చునని కోరారు.అలాగే ప్రతి రోజు డాక్టర్లు ఎంత మంది హాజరు అవుతున్నారు.రోజు ఎంత మంది రోగులు ఓపికి వస్తున్నారని పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.అలాగే ఓపిలోని రోగులకు ఆయన పరీక్షించారు.గోనెగండ్ల ఆసుపత్రి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నల్లమట్టి అక్రమ తవ్వకాలను ఆపకపోతే ఉద్యమిస్తాం



గోనెగండ్ల, మే 5, ప్రభాతవార్త : గంజహళ్లి గ్రామంలోని చెరువులో అక్రమ తవ్వకాలను అపకపోతే ఉద్యమిస్తామని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీవ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గంజహళ్లి చెరువులో నల్లమట్టి తవ్వకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో అవినీతి అక్రమాలు పెరిగి పోతున్నాయని మట్టి మాఫియాకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.అక్రమ తవ్వకాల గురించి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తవ్వకాల మట్టిని లోడ్ చేసుకొని వెళ్లే టిప్పర్లను వైసీపీ కార్యకర్తలు అడ్డగించారు. వాటని చెరువులో లేకుండా పంపివేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే అవినీతి అక్రమాలకు వత్తాసు పలికిన అధికారులను వదిలేది ప్రసక్తిలేదన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, బసిరెడ్డి, మాజీ ఎంపీపీ వేముగోడు కృష్ణారెడ్డి, తిరుమలరెడ్డి, మహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాన్సూర్, ఇమ్రాన్, శివరాముడు, ఉల్చాల రంగన్ననాయుడు, చికెన్‌రాజా, గజంహళ్లి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలీసెట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థిని

చాగలమర్రి, మే 5, ప్రభాతవార్త : చాగలమర్రి పట్టణంలోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన ఆనందకుమారి మంగళవారం విడుదలైన పాలిసెట్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరచింది. పాలిసెట్ ఫలితాల్లో అజీం బ్రిలియంట్ విద్యార్థి ఆనంద కుమారి 95 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4077 వ ర్యాంక్ సాధించింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ అన్సర్‌భాష భాష మాట్లాడుతూ తన కృషి, పట్టుదల, సమయపాలన, గురువుల మార్గదర్శకత్వం కలిసి ఈ గొప్ప విజయాన్ని సాధించడానికి దోహదపడిందన్నారు.ఈ ఫలితం తన ప్రతిభకు నిదర్శనం మాత్రమే కాకుండా, మా పాఠశాలకు కూడా గర్వకారణంగా నిలిచిందన్నారు.ఈ విజయము భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రేరణగా నిలవాలని కోరుకుంటూ, ఈ విజయం మరెందరికో ఆదర్శంగా నిలువాలని , భవిష్యత్తులో కూడా ఇలానే మరిన్ని విజయాలను సాధించి, మీ తల్లిదండ్రులకు, గురువులకు, మరియు పాఠశాలకు మరింత కీర్తి తేవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు .

అధికారుల వేధింపులతో లబోదిబోమంటున్న చెప్పుల షాపుల నిర్వాహకుడు

- జీవనాధారం లేకపోతే ఆత్మహత్యే దిక్కు

మద్దికెర, మే 05, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలోని పంచాయతీ అద్దె భవనంలో చెప్పుల షాపు నిర్వాహకుడు అగ్రహారం పుల్లన్న జీవనాధారం లేకపోతే ఆత్మహత్యే తనకు శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సమాచారం తెలపకుండా నా షాపును తనిఖీ చేసి అందులో ఉన్న వస్తువులను పంచనామా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించిన అధికారి దళితుడైన నాపై కాంప్లెక్స్ అద్దె కోసం అనేకమార్లు కక్ష కట్టి మానసికంగా వేధింపులకు గురి చేశాడన్నారు. గతంలో అర్ధభాగం కడతాను అన్నప్పటికీ కట్టించుకోలేదన్నారు. అధికారి వేధింపులు తాళలేక గత ఆరు నెలల నుంచి షాపు తెరవలేదన్నారు. ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ నాపై కక్ష కట్టి కింది స్థాయి అధికారులను నాపై కక్ష తీర్చుకునేందుకు వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. జీవనాధారంగా ఉన్న చెప్పుల షాపుల లేకపోతే ఆత్మహత్య చేసుకోవడానికి కూడా మా కుటుంబం వెనుకాడబోదని వాపోయాడు.

కిశోర వికాసం బాల బాలికల సాధికారతకు దిశానిర్ధేశం..

: కిశోర బాలికలు, బాలురకు జీవన నైపుణ్యాలుపై స్వీయ అవగాహన..

కోసిగి, మే 5, ప్రభాతవార్త : కిశోర బాలికలు, బాలుర సాధికారతకు దిశానిర్దేశం అవుతుందని, ముఖ్యంగా కిశోర వికాసం ద్వారా సేఫ టచ్ అనేది ప్రతి బాలికకు తప్పని సరిగా తెలియజేయాలని డిసిపియు నరసింహులు తెలిపారు.. మంగళవారం కోసిగిలోని మూడో వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, కాత్యాయినిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కాంపెయిన్‌లో కిశోర బాల బాలికలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర వ్హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కివోర బాలికల సమగ్ర అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు.. ముఖ్యంగా కిశోర బాలికలకు, బాలురకు జీవన నైపుణ్యాలు, స్వీయ అవగాహన, ఆరోగ్య మేళాలు, రక్తహీనత నివారణ, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం, హెచ్ఐవి లేదా ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు.. ముఖ్యంగా చట్టాలపై జ్ఞానంతో పాటు అంటే ఫోక్సో, పిసిఎంఎ, డివి, ఆర్‌డిఈ లాంటివి, ఆర్థిక నిర్వహణ, శారీరక వ్యాయామం, విద్య కెరేర్ మార్గదర్శకత్వం వంటి పలు అంశాలపై సమగ్రంగా శిక్షణలో తెలిపారు.. ఇక సైబర్ భద్రత, మత్తు పదార్థాల దుష్ ప్రభావాలు, బాల్య వివాహాల నిరోధం, బాలికల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.. ఈ జీవన నైపుణ్యాలను వినియోగించుకుని తమ వ్యక్తిగత జీవితానికి అనువాయించుకుని ఉన్నతంగా ఎదగాలని కోరారు.. అలాగే ఈ వేసవి శిక్షణ కార్యక్రమాల ద్వార భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.. అనంతరం బాల బాలికలతో బాల్య వివాహాలు, బాలల చట్టాలపై చిరు నాటికను వేయించారు.. అంతేకాక ఈ బాల్య వివాహాల ద్వారా వచ్చే అనార్థపు చర్యలు గురించి ఆటపాటల ద్వారా బాలికలు నృత్యం చేస్తూ ప్రదర్శించారు.. ఈ కార్యక్రమంలో కోనేరు స్వచ్చంధ సంస్థ కోఆర్డినేటర్ మునిస్వామి, అని ్న అంగన్‌వాడీ కేంద్రాల అంగన్‌వాడీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

కామ్రెడ్ అరుణోదయ రామారావు కు ఘన నివాళీలు

నందికొట్కూరు, మే 5, ప్రభాతవార్త: గోదావరి లోయ ప్రతిఘటన పోరాటం విప్లవ సంస్కృతిక యోధుడు కామ్రెడ్ అరుణోదయ రామారావు ఏడవ వర్ధంతి సంధర్భంగా స్తానిక సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహులు, ఓపిడిఆర్ జిల్లా నాయకులు ఎస్.ఖాజా మెహిద్దీన్ మాట్లాడుతు కామ్రెడ్ రామారావు కర్నూలు జిల్లా ఆలూరు మండలంలో మొలగవల్లిలో గ్రామంలో దళిత కుటుంబంలో 1955లో జన్మించారని, రాయలసీమ ప్రాంతంలో దోపిడి ధౌర్జన్యాలు పరిశీలించి కామెడ్ చంద్రపుల్లారెడ్డి, కామ్రెడ్ నీలం రామచంద్రయ్య ప్రభావం ఆయన కమ్యూనిస్టు రాజకీయాలపై మళ్ళిందని ఆయన తెలిపారు. అనేక పోరాటాలలో తన వాణి వినిపించాడని, తన ఇంటి పేరును అరుణోదయ రామరావుగా మార్చుకున్నాడని ఆయన తెలిపారు. ఏఐకేఎంఎస్, నాయకులు ఆనందరావు, ఆర్.శివ, రాంభూపాల్ పాల్గొన్నారు.

సీనియర్ నాయకులు యారం శంకరెడ్డిని పరమార్శించిన డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి

పగిడ్యాల, మే 5,ప్రభాతావర్త : వైకాపా రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంటు బైరెడ్డి సిద్దార్థరెడ్డి తండ్రి డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి మంగళవారం రాత్రి 7గంటలకు బీరవోలు గ్రామాన్ని సందర్శించారు. గ్రామనికి చెందిన యారం శంకరెడ్డి ఆరోగ్యవిషయాలను అడిగి తెలుసుకున్నారు. శంకరెడ్డి కుమారుడికి ఇటీవల వివాహం కావడంతో నూతన వధూవరులైన యారం హేమంతరెడ్డి, వినీలను డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి ఆశీర్వదిచారు. అదేవిధంగా శంకరెడ్డి మనుమడు యారం మహాదేవరెడ్డి భర్త్‌డే సందర్భంగా డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి శుభాకాంక్షలుతెలిపి ఆశీర్వదించారు.మాజీ జెడ్పీటిసి పుల్యాలనాగిరెడ్డి, సింగిల్‌విండో మాజీ ఉపాధ్యక్షులు శేషన్న,మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న,గ్రామపెద్దలు,గ్రామస్తులు,ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించిన అధికారులు

పగిడ్యాల, మే 5, ప్రభాతవార్త : పగిడ్యాల మండలంలోని వివిధపాఠశాలలో "మనబడి - మనభవిషత్తు" కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిర్మాణం పనులును మంగళవారం మండల విద్యాశాఖాధికారి యర్రం మురళీమోహన్‌రెడ్డి, ఎఈ రమేష్ పరిశీలించారు. పగిడ్యాల మండలం సంకిరేణిపల్లె ఎంపిపి స్కూల్, వనములపాడు ఎంపిపిఎస్, ఎంపియుపి లక్ష్మాపురం, ఎపిపిఎస్ గణపురం, జెడ్పీపాఠశాల పాత ముచ్చుమర్రి, ఎంపిపిఎస్ నెహ్రూనగర్, అంగన్వాడీ కేంద్రంలో చేపట్టిన పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలనీ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలచెన్నమ్మ, ఇందిరమ్మ, పర్వీన్, నాగమ్మ, రంగస్వామి, ఎంఆర్‌సిలు నాగమధునాయుడు, మల్లికార్జున, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి

ఆదోనిలీగల్, మే 05, ప్రభాతవార్త; ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి జీవో నంబర్ 1కి విరుద్ధంగా పట్టణంలో ఫ్లెక్సీలు, బోర్డింగ్‌లు పెట్టి తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల అక్రమ దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఏఐఎస్ఎఫ్ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నయీంఅహ్మద్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సాబీర్‌బాషష మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా తల్లిదండ్రులను మభ్య పెట్టి అడ్మిషన్లు చేపడుతున్నాయన్నారు. వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణాధ్యక్షుడు శ్రీకాంత్, కోశాధికారి శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

తనను తాను తెలుసుకుంటేనే భవిత

- కిశోర బాలికలకు అవగాహన

మంత్రాలయం, మే 05, ప్రభాతవార్త; తనను తాను తెలుసుకుంటేనే భవిత అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జె.సుమిత్రమ్మ, పి.వీరగోవిందమ్మ సూచించారు. నిన్ను నువ్వు తెలుసుకో అనే మంత్రంతో మంత్రాలయంలో కిశోర బాలికలకు వేసవి శిక్షణ కొనసాగుతోంది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగు తున్న కిశోర వికాసం కార్యక్రమం మంత్రాలయం ప్రాజెక్టు ఆధ్వర్యంలో రామచంద్రనగర్‌లో జరిగింది.బాలికలకు స్వీయ అవగాహనపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలంటే ముందు తమ బలాలు, బలహీనతలను తెలుసుకో వాలని శిక్షకులు సూచించారు. మంచి నిర్ణయాలు తీసుకోవడం, ఆరోగ్యంగా ఉండడం, ఇతరులతో కలివిడిగా మెలగడం వంటి జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జె.సుమిత్రమ్మ, పి.వీరగోవిందమ్మ, డీసీపీయూ సిబ్బంది పద్మ, రాజశేఖర్‌తోపాటు అంగన్‌వాడీ టీచర్లు శ్వేత, భీమేశ్వరి, స్వప్న, ప్రమీలమ్మ, కళ్యాణి పాల్గొని బాలికలకు సూచనలు చేశారు.

గంజహళ్లి చెరువు తవ్వకాలపై వైసీపీ తప్పుడు ప్రచారం మానుకోవాలి



గోనెగండ్ల, మే 5, ప్రభాతవార్త : గంజహళ్లి చెరువులో నల్లమట్టి తవ్వకాలపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండల తెలుగుయువత అధ్యక్షుడు ఐరన్‌బండ బాషా, ఉపాధ్యక్షుడు బోగ్గ రమేష్‌నాయుడు,ఐటిడీపీ మండల శాఖ అధ్యక్షుడు రాంపురం రఫీక్ అన్నారు. మంగళవారం టీడీపీ పార్టీ కార్యాలయం అవరణ నందు వారు మాట్లాడుతూ చిన్ననీటి వనరుల శాఖ వారి నిబంధనల ప్రకారం 1500 క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వుకునేందుకు పది రోజులకు గాను రూ.1.63,351 జిల్లా గనులు,భూగర్భ శాఖ వారికి చాలానా రూపంలో చెల్లించి అనుమతి పొందిన విషయంను వైసీపీ నాయకులు మరిచిపోయినట్లు ఉన్నారని వారు గుర్తు చేశారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జలసిరి పథకం కింద చెరువులలో పూడిక తీయడం అక్కడ వర్షంనీరు చేరి భూగర్భ జలాలు పెరుగుతాయని ప్రభుత్వమే పథకం పెట్టిందని ఇది వైసీపీ నాయకులు మర్చి పోతున్నారని వారు గుర్తు చేశారు.ఈపూడిక తీత వల్ల చెరువు చుట్టు పక్కల ఉన్న బోర్లకు,బావులకు భూగర్భ జలాలు పెగిరి నీరు వస్తుందని ఇది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.వైసీపీ నాయకులు రాజకీయ ప్రాధాన్యత కోసం ప్రజలనుయ తప్పుదోవ పట్టించేందుకు గాను ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇవి ఇప్పటికైన మానుకోవాలని హితవు పలికారు. అక్రమాలు జరుగుతంటే సాక్ష్యలతో ముందుకు రావాలి కాని ఇలాంటి రాజకీయస్టంట్స్ చేయరాదన్నారు. ఇప్పటికైన తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు.టీడీపీ నాయకులు మునిస్వామి, గంజహళ్లి ఆశోక్, కిరణ్, రమేష్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సొమ్ము బాధితుడికి అప్పగింత

దేవనకొండ, మే 05, ప్రభాతవార్త; మండలంలోని కె.వెంకటాపురం గ్రామానికి చెందిన హనుమంతరావు పల్లెదొడ్డి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం ఉదయం 11;30 గంటల సమయంలో రూ.2 లక్షలు నగదును పోగొట్టుకున్నాడు. ఆ డబ్బులను పోతుగంటి ఆంజనేయ గారి కుమారుడు మునిస్వామి గమనించాడు. మునిస్వామి మోటార్‌సైకిల్‌పై వెళ్లి డబ్బులు పోగొట్టుకున్న హుమంతరావుకు డబ్బును అందించాడు. దీంతో బాధితుడు హనుమంతరావు మునిస్వామిని అభినందించాడు. మా డబ్బులు మాకు తిరిగి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలియజేశాడు.

బాధితా కుటుంబానికి రూ.15 వేలు అందజేత

దేవనకొండ, మే 05, ప్రభాతవార్త; మండలంలోని కరివేములు-2 అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త ఎం.హైమావతి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీడీపీఓ ఎం.మద్దమ్మ మట్టి ఖర్చులకై రూ.15 వేలను మృతురాలి భర్త హరినాథ్‌కు మంగళవారం అందించారు. హైమావతి మృతి పట్ల సంతాపం తెలియజేశారు. హైమావతి సేవలను గుర్తు చేసుకున్నారు.

గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిస్తాం

- ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లేవల్లి రంగడు

దేవనకొండ, మే 05, ప్రభాతవార్త; గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిస్తామని ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు పేర్కొన్నారు. మంగళవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండలంలోని పి.కోటకొండ గ్రామంలో ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శితో కలిసి పర్యటించారు. గత వారం రోజుల నుంచి గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి ఉందని, గ్రామంలోని ప్రతి వీధికి తిరిగి ఎక్కడ సమస్య ఉంటే అక్కడ తక్షణ పరిష్కారం కోసం మరమ్మతులు చేయడం, కొత్తగా పైపులైన్ వేయడం, అవసరమైన చోట బోర్లకు కొత్త మోటార్లు బిగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పారిశుద్ధ్య పనులపై దృష్టి పెడతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ఇన్‌చార్జి చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

హొళగుంద, మే 05, ప్రభాతవార్త; ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి హొళగుంద 45వ బూత్ కన్వీనర్, టీడీపీ పార్టీ ఐ ఐటీడీపీ హనుమంతు (జార్జ్) చేతులమీదుగా మంగళవారం స్థానిక కార్యాలయంలో దళిత సీనియర్ నాయకులు నాగప్పకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నగదు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు బాధితా కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పుట్టగొడుగులా పుట్టుకొస్తున్న జూనియర్ కాలేజిలు

: నంద్యాలజిల్లాలో వీది వీదికి ప్రతిబింబిస్తున్న జూనియర్ కాలేజిల ఫ్లెక్సీలు

నంద్యాల మున్సుపాల్లి, మే 5, ప్రభాతవార్త : నంద్యాల జిల్లాలో విద్యా వ్యస్థము పూర్తిగ వ్యాపారముగామారడముతో కలేజిలో పుట్టగొడుగులా వీదికి ఒకటి చోప్పున పుట్టుకుని వస్తున్నాయి. 10వ తరగత ఇవలితాలో వెలువడముతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులను అకర్శించడానికి వీది వీదిన ఫ్లెక్సీలు వెలిశాయి లేని వసతులు ఉన్నట్లు రూపకల్పన చేసి వారికి ఇష్టము వచ్చినట్లు ప్రచారము చేసుకుంటున్నారు. ఎలాంటి పర్మిషన్‌లేకుండనే అక్రమంగా అడ్మిషన్‌లకు పాల్పడుతున్నారు. అలాంటి వాటితో సన్రైజ్ జూనియర్ ఒకటి ఈ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ప్రొగ్రెషన్ స్టూడెంట్ యూనియర్ జిల్లా కన్వినర్ సురేష్ డిమాండు చేశారు.ఈసందర్బముగా అయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా కొత్త సంవత్సరము మొదలు ఏదో ఒక పేరుతో పుట్టగొడుగుల కాలేజిలో పుట్టుకుని వస్తున్నాయి. అలాంటి వాటిని చర్యలు తీసుకోవాలని

అయన డిమాండు చేస్తున్నారు. ముఖ్యంగా సన్రైజ్ జూనియర్ కాలేజి పేరుతో ఎలాంటి పర్మిసన్ లేకున్నా కూడా సన్రైజ్ గర్ల్స్ క్యాంపుస్ అని చెప్పేసి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయాలు దోచుకుంటున్నటి వంటి సన్రైజ్ కాలేజి పై చర్యలు చేపట్టాని విద్యాశాఖ అదికారులనే డిమాండు చేశారు. పేద బడుగు బలహీన వార్గలే గ్రామీణ ప్రాంత రైతుల నుంచి మోసపూరిత మాటుల చెప్పి హైలి క్యాసబిలిటి లెక్చరర్స్ ఉన్నారని చెప్పేసీ నీట్ ఎంసెట్ ఫ్యాకాల్టి మా దగ్గర ప్రత్యేకంగా బృందం ఉందని చెప్పి విద్యార్తులకు వారి తల్లిదండ్రులకు మోసపూరితమైన మాటలు చెప్పి అక్రమ అడ్మిషన్‌లకు పాల్పడుతు వేలాది రూపాయలు దోచుకుంటున్న సన్రైజ్ కాలేజిలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రొగెషన్ స్టుడెంట్ యూనియన్ కళాశాల ఎదుట ప్రత్యక్ష అందోళనకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.

మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం -ఏపిఎం

ఆస్పరి,మే 5,ప్రభాతవార్త: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా వెలుగు, డిఆర్‌డిఏ సంస్థలు పనిచేస్తున్నా యని ఏపిఎం జనార్ధన్ తెలిపారు. మంగళవారం మండల పరిదిలోని తంగరడోన గ్రామంలో పొదుపు సంఘాల మహిళ లకు వార్షిక రుణాలు,జీవనోపాదుల ప్రణాళికపై గ్రామసంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బ్యాంకు రుణాలు, స్త్రీనిధి రుణాలు, ఉన్నతి ఋణాలు, సిఐఎఫ్ రుణాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళల జీవనోపాధి మెరుగుదల, రుణాలు సద్వినియోగం, సమయానికి చెల్లింపుల ప్రాముఖ్యతపై వెలుగు డిఆర్‌డిఏ అధికారులు వివరించారు. ఏపిఏ మాట్లాడుతు సమాజంలో మహిళలు గొప్ప శక్తిగా ఎదుగుతున్నారని వారి అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నా యన్నారు. మహిళలు ఆర్థికంగా స్వాలంబన సాధించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంద న్నారు. అందులో భాగమే ఈ అవగాహన సదస్సులు అని ఇవి ఎంతో ఉపయోగపడుతాయని ఆయన తెలిపారు. అనంతరం రెండు పొదుపు సంఘాలకు సీసీ లాగిన్ ద్వారా బ్యాంక్ ఋణాల కోసం ఒక్కొక్క సంఘానికి రూ.20 లక్షల చొప్పున బయోమెట్రిక్ దృవీకరణ చేపట్టారు.గ్రామ సంఘం నాయ కులు, సీసీలు, తిక్కన్న, తుకారామ్, అశ్వినికుమార్, నిర్మల, వివోఏలు. సీఆర్పీలు పాల్గొన్నారు.

కిసాన్ క్రెడిట్ కార్డులు పంపిణి

వెలుగోడు, మే 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని బోయరేవుల, మోత్కూరు గ్రామాలలో పట్టణ కెనరా బ్యాంక్ అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ సోమన్న ఆధ్వర్యంలో కిసాన్ క్రెడిట్ ఋణ మేళ నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ మాట్లాడుతు ఈ ఋణ మేళలో కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని 2.50 లక్షల నుండి రూ.3 లక్షల వరకు పెంచడం జరిగిందని రైతులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రైతులకు వరి కోత మిషన్లకు, గృ:హాఋణాలు, వ్యాపార ఋణాలు, విద్యా ఋణాలను అర్హులైన వారందరికి మంజూరు చేయడం జరుగుతుందని, కావున మండలంలోని రైతులు, వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయనతెలిపారు. రైతులు, బ్యాంక్ సిబ్బంది హుస్సేన్, కాశయ్య పాల్గొన్నారు.

విజయవంతంగా ఉచిత ఖాత్నా కార్యక్రమం

నందికొట్కూరు, మే 5, ప్రభాతవార్త: పట్టణంలోని ముబారక్ షాదిఖానాలో అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఒడుగులు ఖత్నా కార్యక్రమం విజయవంతగా నిర్వహించినట్లు తాలుకా అధ్యక్షులు సలాంఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా ఉపాధ్యాక్షులు అబ్దుల్ రహేమాన్ మాట్లాడుతు ప్రతి సంవత్సరం అనుభవం కలిగిన వైద్యులచే ఒడుగులు ఖత్నా చేసి మందులు ఉచితంగా పంపిణి చేయడం జరిగిందని, ఇది ముస్లీం పేద వారికి ఎంతో ఉపయోగపడు తందన్నారు. దాదాపు 150 మంది బాలులకు ఒడుగులు చేసినట్లు ఆయన తెలిపారు. అవాజ్ కమిటీ నాయకులు సాదీ చాంద్‌బాషా, మహాబూబ్‌బాషా, అబ్దుల్లో, రఫీ, అజ్మతుల్లా బేగ్, అబ్దుల్, మునీర్ పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి :సిపిఐ

నందికొట్కూరు, మే 5, ప్రభాతవార్త : ప్రభుత్వం నియోజకవర్గం వ్యాప్తంగా వెంటనే మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.రఘురాంమూర్తి, మిద్దె శ్రీనువాసులు, శేషన్న, మధుమోహన్ తహాసిల్దార్ బి.శ్రీనువాసులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు రాష్ట్రంలో రబి సీజన్లో సుమారు 13 జిల్లాలలో 12.50 లక్షల ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశారని తెలిపారు. మార్చి చివరిఒ నుండే మొక్కజొన్న పంట మార్కెట్‌లోకి వచ్చిందని, కేంద్ర ప్రభుత్వంకింటాల్ మొక్కజొన్నకు రూ.2400 లు మద్దతు ధర ప్రకటించినా, రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాక పోవడంతో వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి కింటాల్ రూ.1700 లోపు కొనుగోలు చేస్తున్నారని, దీని వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని కావున వెంటనే ప్రభుత్వం మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

విజయవంతంగా ఉచిత కంటి ఆపరేషన్లు

పత్తికొండ, మే 5, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింధి. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బెంగుళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్, చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి సహకారంతో అత్యాధునిక పరికరాలతో 22 మందికి కంటి ఆపరేషన్లు, 110 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేసినట్లు ఆసుపత్రి కో-ఆర్డీనేటర్ అరులు తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చిన వారికి చెక్క గోపాల్(కిరాణంషాపు), సముద్రాల నాగరాజు(పచ్చబంకు) కుటుంబాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కర్నూలు జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్.అధికారి కృష్ణానాయక్, పూర్వపు విద్యార్థులు వీరేశప్ప, అడ్వకేట్ సురేష్ కుమార్, యువస్పందన సొసైటి అధ్యక్ష, ఉపాధ్యాక్షులు సురేంద్ర, లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు, సభ్యులు మధు, రమేష్, గిరి, రాజేశ్వరి, వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలి

- సీఐ దస్తగిరిబాబు

మంత్రాలయం, మే 05, ప్రభాతవార్త; మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలని మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు, తహసీల్దార్ రమాదేవి అన్నారు. మంగళవారం మండలంలోని వగరూరు గ్రామంలో మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొని మహిళా చట్టాలు, హక్కులపై వారు వివరించారు. మహిళలను ఎవరైనా వేధించినా, హింసించినా, ఇబ్బందులకు గురి చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున, గ్రామపెద్దలు, టీడీపీ నాయకులు అబ్దుల్, కేశన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్ -II ముందు
త్రివేణి కాంప్లెక్స్, హైదరాబాద్

O.A.No.35 of 2026

బ్యాంక్ ఆఫ్ బరోడా,
నంద్యాల బ్రాంచ్, నంద్యాల, నంద్యాల జిల్లా
ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి
శ్రీ చాకలి శివ కృష్ణ, తండ్రి: శ్రీ కృష్ణ, చిరునామా నంద్యాల ...దరఖాస్తుదారు
మరియు
శ్రీ అయ్యాల సుధాకర్ ... ప్రతివాది

పేపర్ పబ్లికేషన్ ద్వారా సమన్లు

వీరికి,
1.శ్రీ అయ్యాల సుధాకర్, తండ్రి: శ్రీ అయ్యాల పుల్లయ్య, ఓసిసి: వ్యాపారం, చిరునామా హెచ్.నెం.1-2-372/4, పలుకూరు గ్రామం, రామలక్ష్మి, కొట్టాల, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా, ఏ.పి - 518 543 ... ప్రతివాది

మీపై రూ.92,77,745.75/- వసూలు కోసం దరఖాస్తుదారు దాఖలు చేసిన పై ఓ.ఏ.నెం.35/2026 లోని సమన్లను దయచేసి పరిశీలించండి. గౌరవనీయ ట్రిబ్యునల్ తెలుగు మరియు ఆంగ్ల దినపత్రికలలో పత్రికా ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయాలని ఆదేశించి, ఈ విషయాన్ని 12-06-2026 కు వాయిదా వేసింది.

చట్టంలోని సెక్షన్ 19(4)లోని సబ్-సెక్షన్ (4) ప్రకారం మీరు, ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు.
(i) సమన్లు పంపిణీ చేసిన ముప్పై రోజులలోగా ప్రతిపాదించిన చర్య ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి;
(ii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలుకాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం;
(iii) అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సురక్షిత ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కోసం దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది.
(iv) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులపై ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులు ట్రిబ్యునల్ ముందస్తు ఆమోదం.
(v) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో సమ చేయాలి.

మీరు 12-06-2026 తేదీన ఉదయం 10.30 గంటలకు, డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్-II, 1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001 వద్ద గల ఈ ట్రిబ్యునల్ ముందు వ్యక్తిగతంగా గానీ లేదా ఒక న్యాయవాది ద్వారా గానీ హాజరై, లిఖితపూర్వక వాంగ్మూలాన్ని దాఖలు చేసి, కోరిన ఉపశమనాలను ఎందుకు మంజూరు చేయకూడదో కారణాలు చూపవలసిందిగా ఆదేశించడమైనది.

హాజరుకాని పక్షంలో, మీ గైర్హాజరీలోనే ఈ దరఖాస్తు విచారించబడి, నిర్ణయించబడుతుందని గమనించగలరు.
నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది.16 ఏప్రియల్ 2026 న జారీ చేయబడినది.
(DRT-II, హైదరాబాద్ వారి ఆదేశానుసారం)

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

SHORT TERM NOTICE INVITING E-TENDER

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Dhaincha Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 06.05.2026, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 08.05.2026 till 14.00 hrs. and the date of opening technical bid is 08.05.2026 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2026-27/
Date: 05.05.2026

Regional Manager
National Seeds Corporation
Secunderabad

04 page 2_04 page 2.qxd 05-05-2026 PM 11:01 Page 1

పాండురంగ నామాస్మరణతో మారు మ్రోగిన కోవెలకుంట్ల

: ఘనంగా పాండురంగ స్వామి రథోత్సవ వేడుకలు

కోవెలకుంట్ల మే 5,ప్రభాతవార్త

పట్టణ ప్రజల అర్థార్థ్య దైవమైన పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు చివరి అంకమునకు చేరుకోనున్నారు. మంగళవారము రథోత్సవము సందర్భముగా పాండరంగ స్వామి నామస్మరణతో పట్టణం మారు మ్రోగింది. గత నెల 26 తేది నుండి పాండు రంగస్వామి బ్రహ్మోత్సవాలు అంగంగా వైభవముగా ప్రారంభము అయ్యాయని వైస్ చైర్మన్ కర్రిమద్దె నాగేంద్రబాబు చెప్పారు. నాటి నుండి స్వామి వివిద రూపాల్లో భక్తులకు దర్శణము ఇచ్చారు. అందులో బాగంగా మంగళవారము సాయంత్రము రథోత్సవ కార్యక్రమము నిర్వహించామని చెప్పారు. దేవాలయ ప్రాంగణమునుండి పాండురంగస్వామి నామస్మరణలో రథము ముందుకు సాగుతూ స్థానిక గాందీ సెంటరును నందు నిలిపారు. ఈఉత్సవాల్లో రాష్ట్ర రోడ్డు భవనాలు పట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ



పాల్గొన్ని రథమునకు తొలి పూజ చేశారు అనంతరము అమె స్వయంగా రథాన్ని లాగుతూ ముందుకు నడిపించారు అనంతరం భక్తాలుపూజలు అందుకుంటూ స్వామి గాందీ సెంటరు చేరుకున్నారు ఈకార్యక్రమములో కర్రిమద్దెలమురళీ, పెనుగొండ రాజశేఖరు, గడ్డం నాగేశ్వరరెడ్డి, గడ్డం అమరనాద రెడ్డి, బివిప్రసాదరెడ్డి, నాగార్జునరెడ్డి లాయరుబాబు, చెన్నకిష్టమ్మగారి సుబ్బారెడ్డి(రిటైంట్ హెచ్‌యం) గువ్వల రామకృష్ణారెడ్డి ఈఒ ప్రకాష్‌నాయుడు, పాల్గొనగా రథోత్సవములో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా సిఐ హనుమంతునాయక్ నేతృత్వంలో బారీ బందోబస్తు నిర్వహించారు.

వ్యవసాయ అనుబంద రంగాల్లో ఆశించిన పురోగతిలేదు

: సేవా రంగం వనితీరు తక్కువ
మెరుగుదల పై దృష్టి అవసరము
నంద్యాల ,మే 5,ప్రభాతవార్తప్రతినిధి :

జిల్లాలో అర్థిక వృద్ది లక్ష్యాలను సమర్థవంత ముగా సాదించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. మంగళవారము అకెక్టరు క్యాంపు కార్యాలయం లోని వందేమాతరము సమావేష మందిరములో అర్థిక వృద్ది లక్ష్యాల సాదనపై జిల్లా అదికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈసందరక్భముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2025, 2026 అర్థికసంవత్సరానికి వ్యవసాయ అనుబంద రంగాల ద్వారా సుమారు 20395 కోట్ల అదాయం సాదించాలనే లక్ష్యాన్నినిర్దేశించినట్లు తెలిపారు. ఇందులో ఉద్యానవనము 37శాతము పశుసంవర్ధ శాఖ 32శాతము వ్యవసాయ శాఖ 21శాతము మత్స్యశాఖ 4శాతము అటవీ శాక 3శాతము వాటి కలిగి ఉన్నాయని వివరించారు. గత సంవత్సరము రూ 16000కోట్ల అదాయంతో పోల్చితే ఈ సంవత్సరము లక్ష్యం

పెంచినప్పటికి ప్రస్తుతము సాదన అశించిన స్థాయిలో లేదని కేవలము సుమారు 9.88శాతము వృద్ది రేటు మాత్రము నమోదు అయిందని తెలిపారు. పారాశామిక రంగలో 2024,,2025లో రూ 7894 కోట్ల అదాయాన్ని సాదించగా 2025,,2026లో రూ 13286కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచియారు. తయారి రంగము నిర్మాణ రంగం గనులు మరియు విద్యుత్ రంగాలు అవించిన స్థాయిలో పురోగతి సాదించక పోవడముపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమల అబివృద్ది సక్రమంగా లేకపోతే జిల్లా అర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రబావము పడుతుందన్నారు. సేవా రంగానికి సంబందించి 2024,2025లో రూ 17999కోట్ల సాదనతో 11.77శాతము వృద్ది నమోదు చేసినప్పటికి ఇతర రంగాలతో పోలిస్తే ఇవి తక్కువగా ఉందని కలెక్టరు పేర్కొన్నారు. ప్రస్తుము కొన్ని శాఖల్లో ప్రజల అసంతృప్తి అదికముగా ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అదేశించారు.జిల్లా స్థాయిలో శుబ్రత మౌళిక సదుపాయాలు సేవల నాణ్యత మెరుగుపరచడములో సంబందిత అదికారులు మరింత ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. ముఖ్యమంత్రి సమీక్షలో జిల్లా స్థానము మెరుగుపడేలా ప్రతి శాఖ బాద్యతా యుతముగా పని చేయాలని లక్ష్యసాదనలో ఎటుంటి రాజీ ఉండరాని కలెక్టరు స్పష్టము చేశారు. ఈ సమావేషములో సిపిఒ ఓబులేసు జిల్లా స్థాయి అదికారులు పాల్గొన్నారు.

వలసల గ్రామంలో అధికారులే కక్షలు పెంచుతున్నారు

డోన్, మే 5, ప్రభాతవార్త:

డోన్ మండల పరిధిలోని వలసల గ్రామంలో రెవిన్యూ అధికారులే కక్షలు పెంచుతున్నారని గ్రామం చెందిన కొందరు నాయకులు ఆరోపిస్తున్నారు ఈనెల రెండో తేదీన గ్రామంలో దాదాపు 16 సంవత్సరాలుగా డీలర్గా పనిచేస్తున్న సుదర్శన్ రెడ్డి అవకతవకలు పాల్పడ్డారని రెవెన్యూ అధికారులు గ్రామానికి వెళ్లి డీలర్ షాపులో సీజ్ చేయడం జరిగింది. అయితే స్టోర్ లో ఉన్న బియ్యాన్ని మంగళవారం రెవెన్యూ అధికారులు ప్రస్తుత డీలర్ కు తెలియకుండా డోర్ లాక్ ఓపెన్ చేసి రూమ్ లో ఉన్నటువంటి బియ్యాన్ని మార్చడం బాధాకరమని సుదర్శన్ రెడ్డి ఆరోపించారు రాజకీయాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ గ్రామంలో మాత్రం చిచ్చు పెట్టడానికి రెవిన్యూ అధికారులు పాల్పడుతున్నారని ఆరోపించారు తనను కాదన్నప్పుడు ఇతర వ్యక్తులకి డీలర్గా వాళ్ళకి అర్హత ఉంటే వారి చేత వేయించుకోవచ్చు కానీ ప్రత్యేకంగా టిడిపికి చెందిన నాయకుని ఇంటిదగ్గర బియ్యాన్ని దించి మమ్మలను అవమానపరిచారని డీలర్ సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు డోన్ మండలంలో టిడిపి వైసిపి రాజకీయాల్లో ఉన్నప్పటికీ డీలర్లు కూడా మార్పులు చేర్పులు జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం తన పైన కక్ష కట్టి మాకు తెలియకుండా ఇంటి తాళాలను ఓపెన్ చేసి ఇంటిలో ఉన్న బియ్యాన్ని వేరొక ఇంటికి మార్చడం ఇంత దుర్మార్గమైన అధికారులను ఎక్కడ చూడలేదని ఆరోపించారు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి గ్రామీణ ప్రాంతాల్లో కక్షలు పెంచే విధంగా ఏర్పాటు చేసే విధానాన్ని మానుకోవాలని రెవెన్యూ అధికారులకు హితువు పలికారు

రోగుల సేవలో నాణ్యత, పారదర్శకత పాటించాలి

: ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు సూచనలు
కర్నూలు హాస్పిటల్ మే 5 ప్రభాతవార్త :

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరచేందుకు సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు స్టాఫ్ నర్సులకు కీలక సూచనలు చేశారు. రోగులకు సంబంధించిన కేసు షీట్లు, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని, చికిత్స వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని చెప్పారు. రోగుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స గురించి వైద్యులు రోగులకు మరియు వారి బంధువులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. ఇలా కౌన్సెలింగ్ చేయడం ద్వారా బంధువులలో ఆందోళన తగ్గుతుందని తెలిపారు. నర్సింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది మధ్య సమన్వయం పెంచి, వార్డులు మరియు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పట్టణంలో అన్ని ఏరియాలలో నీటి సరఫరా సాగాలి-కమీషనర్

నందికొట్కూరు,మే 5,ప్రభాతవార్త:

పట్టణంలో అన్ని ఏరియాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నీటి సరఫరా సాగాలని పట్టణ మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. మంగళవార ఉదయం శానిటేషన్ లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ సంభంధించి పరిశీలించారు. పటేల్‌సెంటర్, అమ్మవారిశాల, రాజావీధి ఎస్ఎస్ఆర్ నగర్ లలో శానిటేషన్ పనులను పరిశీలించి డ్రైనేజీలలో పేరుకున్న చెత్త చెదారాన్ని వెంటనే తొలగించాలన్నారు. అనంతరం వాటర్ ట్యాంక్‌లను పరిపీలించి ఎక్కడ కూడా పైపులైన్లు లీకేజ్ లేకుండా పర్యవేక్షించాలని, అలాగే మోటార్లను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయించాలని సూచించారు. అన్న క్యాంటీన్ పరిశీలించిన కమీషనర్ ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, అలాగే క్యాంటిన్ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెంచుల జీవన ఆర్థికాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

: సొంత నిధులతో 42 మందికి పెచ్చెరువు గూడెం చెంచులకు డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ,
: ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. సత్యనారాయణ రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు మే 5 ప్రభాతవార్త :

చెంచు గిరిజనుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని ఎస్ఆర్పిసి కాలనీలో లైసెన్సులు లేని చెంచు గిరిజనులకు గుర్తించి ఉచితంగా ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు ఎమ్మెల్యే చేతుల మీదుగా 42 మంది చెంచు గిరిజనులకు లైసెన్సులు పంపిణీ చేశారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం లో నివసించే చెంచు గిరిజను అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని వివరించారు ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు నివారించే విధంగా చెంచు గిరిజనులు వాహనాలు నడపాలని సూచించారు అతివేగం ప్రాణానికే ప్రమాదకరంగా ఉంటుందని చెంచు గిరిజన యువకులు అతివేగంతో వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవద్దని తెలిపారు చెంచు గిరిజనులకు అభివృద్ధి సంక్షేమం తోపాటు చెంచు గిరిజనులకు సోలార్ విద్యుత్తు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు ప్రతి చెంచు కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చే విధంగా చొరవ తీసుకుంటామని చెంచు గిరిజనులకు భరోసా కల్పించారు ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ సత్యనారాయణ రెడ్డి సొంత నిధులతో చెంచు గిరిజనులకు ఉచితంగా లైసెన్స్‌లు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా, మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, విఆర్ఎస్పి ప్రాజెక్టు ఛైర్మెన్ పోచ మల్లికార్జున్ రెడ్డి, టిడిపి మండల సీనియర్ నాయకులు శివప్రసాద్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు పటాన్ నాగూర్ ఖాన్, గిరిజన నాయకులు కరివేన రవి నాయక్, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రాణం చాలా విలువైంది జాతీయ రహదారులలో రాంగ్ రూట్ వెళ్లవద్దు

డోన్ డిఎస్పి పి శ్రీనివాస్‌లు
డోన్ మే 5 ప్రభాతవార్త :

జాతీయ రహదారులలో వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్లి ప్రాణాలు మీదికి తెచ్చుకోవద్దని మీ వల్ల మీ కుటుంబం కూడా ఆధారపడి ఉంటుందని గమనించాలని వాహనదారులకు డోన్ డిఎస్పి పి శ్రీనివాసులు సూచించారు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమార్ గనియా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు డోన్ నుండి ప్యాపిలి వరకు బ్లాక్ స్పాట్స్ సంయుక్త పరిశీలన లో భాగంగా ప్రమాదాల నివారించడం కొరకు జాతీయ రహదారులలో వివిధ రకాల లో ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను అధికారులతో ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ కింద ఆ ప్రదేశాలను పరిశీలించి ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు అధికారులతో రోడ్డును పరిశీలించడమైనదని ఆయన తెలిపారు అదే విధంగా వాహనదారులు రోడ్ రూల్స్ పాటించాలని సూచించారు రోడ్ రూల్స్ పాటించకుండా

రహదారులలో రాంగ్ రూట్లో వెళ్లి ప్రాణాల మీద తెచ్చుకొని కుటుంబాలు చిన్న భిన్నం కావడానికి కారకులు మీరే అవుతారని పేర్కొన్నారు కావున ప్రతి వాహనదారుడు రోడ్ రూల్స్ పాటించాలని వాహన దారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్‌లు తప్పనిసరిగా కలిగి ఉండాలని ప్రతి వాహనానికి బీమా ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు డోన్ నుండి ప్యాపిలి వరకు 7 బ్లాక్స్ స్పాట్స్ ను పరిశీలించడమైనది అన్నారు ఈ పరిశీలన కార్యక్రమంలో సీఐలు ఇంతియాజ్ భాష రాకేష్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆర్ అండ్ బి డి ఈ మరియు జాతీయ రహదారి అధికారులు పాల్గొన్నారు

22ఏ భూముల తొలగింపు వేగవంతం

: రీసర్వే 5వ దశ ఈకేవైసీ, గ్రౌండ్ ట్రూతింగ్
: పీజీఆర్ఎస్ పిటిషన్ల పరిష్కారంలో లోపాలు తగ్గించాలన్న ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్

కర్నూలు, మే 05, ప్రభాతవార్త :

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 22ఏ భూముల తొలగింపు ప్రక్రియను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ తహసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సీసీఎల్ఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇంచార్జి కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. రీసర్వేకు సంబంధించి ప్రస్తుతం ఐదో దశలో ఈకేవైసీ, గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, ఈ పనులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సర్వే సమయంలో రైతుల నుంచి ఈకేవైసీ సేకరించడం ద్వారా వారికి సర్వే ప్రక్రియపై స్పష్టమైన అవగాహన ఏర్పడటంతో పాటు పారదర్శకత కూడా పెరుగుతుందని తెలిపారు. డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాల ఈకేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మే సైకిల్‌కు సంబంధించిన పట్టాదార్ పాస్‌బుక్ పంపిణీని శాతం వంద పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే పీజీఆర్ఎస్ పిటిషన్ల పరిష్కారంలో ఇంప్రూపర్ రెజ్రెసల్ వంటి లోపాలను తగ్గిస్తూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని

అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ డివ్యూటీ కలెక్టర్ సునీత, ఏడి సర్వే మురళీకృష్ణ, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

దేవుళ్లకు రాజకీయ రంగు

: మగ్గురు దేవుళ్లను కోర్టు మెట్లేకించిన పార్టిలు
కోవెలకుంట్ల మే 5,ప్రభాతవార్త :

దేవుడంటే అందరికీ దేవుడే వారికి కులం మత అంటూ ఏది ఉండదు.అలాగే రాజకీయ నాయకులకు అందరి అయనే దేవుడు అందరిక భవంతుని అశిస్సులుంటే వారికి విజయావకాశాలు లబిస్తాయి. ఏదైన ఉత్సవాలు జరిగే అన్ని పార్టిల నాయకులు ఒకరి తర్వాత మరొకలు అందులో పాల్గొని దేవుళ్ల అశీర్వాదము తీసుకుంటూ తన రాష్ట్రం ప్రాంతాలు అందులో ఉండే ప్రజలు బాగుండాలని దేవున్నిమ్రొక్కామని పలుతారు కాని ఇక్కడ పాత వాటినితో హరిష్టమని వాటిని తొలగించి వేరొక విగ్రమాలు ప్రతిష్టించి ఉత్సవాలు జరుపాలని ఒక పార్టి నిర్ణయించగగా మరొక పార్టి అది జరుగకూడదని ఏకంగా అ దేవుల్లనే కోర్టు మెట్లు ఎక్కించగా కోర్టులు నోటీసులు జారీ ఉత్సవాలు బంద్ చేసిన వైనము లింగాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్లితే కోవెలకుంట్ల మండలంలోని లింగాల గ్రామంలో గత ప్రభుత్వహయాలంలో నాటి శాసన సభ్యులు 1.14కోట్లతో మూడు దేవాలయాల్లో దేవుళ్ల విగ్రహాలను పునర:ప్రతిష్టించారు , గ్రామంలోని రామాలయం, చెన్నకేశవ ,సోమేశ్వర దేవాలయాల్లో విగ్రహాలు గతంలో ప్రతిష్టించారు.అయితే ఇందులో ఉన్న విగ్రమాలు ఒక వైపు ఒరిగి ఉన్నాయని అది గ్రామానికే అరిష్టముని ఎంచి మరొక పార్టి నాయకులు గ్రామస్తులు కలిసి పాతవాటిని తొలగించి నూతనంగా విగ్రహాలు తెప్పించి అందులో ప్రతిష్టించి ఉత్సవాలకు ఏర్పాటు చేశారు.అయితే దీనిని జీర్ణించుకోలేని మరో పార్టి నాయకులు ఏకంగా హైకోర్టుకు వెళ్లి స్టేఆర్డర్ తెచ్చి దానిని దేవాదాయ శాఖ అదికారులకు అందించారు .దీనితో వారు నోటీసులకు దేవాలయా లకు అంటించి ఉత్సవాలను నిలిపి వేశారు దీనితో గ్రామంలో ఉద్రుత్కత వాతావరణము నెలకొంది విషయంలో తెలిపిన వెంటనే సిఐ హనుమంతునాయక్ సారర్థ్యంలో అక్కడి బారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అందుపులోకి తెచ్చారు. ఇలా గ్రామ అదిపత్యము కోసమే కాదు ఏకంగా దేవుళ్లకు కూడా రాజకీయ రంగు పూశారు.

ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి : సీఐటీయు

ఆత్మకూరు మే 5 ప్రభాతవార్త :

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు, మట్టి ఖర్చులు ఇవ్వాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భారతి, శాంతిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వైద్య అధికారి షహనాజ్ బేగం, ఎంపీహెచ్ఏఎఫ్ సుబ్బలచ్చమ్మ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు పని భారాన్ని తగ్గించాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలన్నారు. మాత శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశ వర్కర్స్ తో ప్రభుత్వము ఎల్లవెల్లాల పనులు చేయిస్తున్నది గర్భవతులు బాలింతలు పసిపిల్లల ఆరోగ్య సంరక్షణకు మోటివేట్ చేస్తే చాలు అనే పేరుతో నియమించి అన్ని రకాలైన పనులు ఊపిరి సలపకుండా చేస్తున్నారు. సర్వేల పేరుతో పని భారాన్ని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఆశాలకు సంబంధం లేని సిబ్బంది చేయాల్సిన పనులు సైతం బలవంతంగా బెదిరించి చేస్తున్నారు. పండగలు తుఫానులు వరదలు, పరీక్షలు ఎన్నికల

సందర్భంగా కూడా టీఏడీఏలు చెల్లించకుండా పనిచేయిస్తున్నారు. 20 ఏళ్లగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడం లేదు కార్మికులుగా గుర్తించడం లేదు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు జరపడం లేదు అనారోగ్యం పాలైన కుటుంబంలో ఎవరికైనా సుస్థి చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశ వర్కర్ల సంఖ్యను పెంచకుండా 2000 నుండి 5వేల జనాభా వరకు చాకిరి చేస్తున్నారు. సెలవు కావాలంటే అధికారుల దయ దక్షిణాల మీద ఆధారపడాల్సి వస్తుందన్నారు. పేద ప్రజలకు నిరంతరం సేవలందించే ఆశాల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి, ఆశల రిక్రూట్మెంట్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి పని భారాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి. వరలక్ష్మి, అపర్ణ, సులోచన, లక్ష్మీదేవి, సామక్క, జ్యోతి, లక్ష్మి బాయి, ఇందిరమ్మ, వెంకట రమణమ్మ, సంతోషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలుగు దేశం కార్యాలయం నిర్మాణంకు శంకుస్థాపన

: స్థలాన్ని పరిశీలించిన యన్‌యండి ఫిరోజ్

నంద్యాల మే 5,ప్రభాతవార్తప్రతినిధి :

నంద్యాల పట్టణంలో ఎట్టకేలకు తెలుగు దేశం పార్టి కార్యాలయం నిర్మాణమునకు శుభం కార్డు పడింది. వ్యవసాయ మార్కెట్ యార్డులో నేడు కార్యాలయం నిర్మాణము చేవట్టేందుకు ముహూర్తము నిర్ణయించారు. ఈ స్థలాన్ని జిల్లా తెలుగు దేశం పార్టి ప్రదాన కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్ మంగలవారము మద్యహ్నాము పరిశీలించారు. ఇక్కడ స్థలాం కేటాయింపు పెద్ద దుమారము రేగింది. వాటినన్నింటికి అదికమించి ఎట్టకేలకు ముహూర్తము నిర్ణియించారు. ఈకార్యక్రమము నకు జిల్లాలోని మంత్రులు, శాసన సభ్యులు, పార్టి అద్యక్షులు , మిగతా ప్రజాప్రతినిదులు హాజరుకావాలని అయన కోరారు. బుదవారము ఉదయం 9గంటల వ్యవసాయ మార్కెట్ యార్డుకు చేరుకోవాలని ఫిరోజ్ కోరారు.

టిడిపి నేతలు, పోలీసుల చర్యలు ఆమోదయోగ్యం కావు

: ఎస్వీ మోహన్ రెడ్డి
కర్నూలు అర్బన్ మే 5 ప్రభాతవార్త :

కర్నూలు నగరంలో ఇటీవల జరిగిన దారుణ ఘటన నేపథ్యంలో రాజకీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఐటిడిపి జిల్లా అధ్యక్షుడు గట్టు తిలక్ మరియు పోలీసుల వేధింపులు తాళలేక సతీష్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి.ఈ ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించిన వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా యాక్ట్ పర్సన్ సనా నర్సింహులు పై కర్నూలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం వివాదాస్పదమైందని,ఈ నేపథ్యంలో అక్రమ కేసులు నమోదు చేసి నిర్భందించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వైఎస్ఆర్సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ వ్యవహారంపై స్పందించిన వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి మాట్లాడుతూటిడిపి నేతలు, పోలీసులు కలిసి చేస్తున్న చర్యలు ఆమోదయోగ్యం కావని, ఇలాంటి అక్రమ చర్యలు వెంటనే ఆపాలని,లేదంటే న్యాయపోరాటంతో సమాధానం చెబుతాం అని హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో మాట స్వేచ్ఛను అణగదొక్కే ప్రయత్నాలు ఆపాలని, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి డిమాండ్లు పెరుగుతున్నాయని, ఎస్ వి మోహన్ రెడ్డి తెలిపారు.

ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులు త్వరగా పరిష్కరించండి

– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు మున్సిపల్, మే 5, ప్రభాతవార్తః



రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు అనధికార లేఅవుట్‌ల క్రమబద్ధీకరణకు వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పట్టణ ప్రణాళిక యంత్రాంగాన్ని అదేశించారు. మంగళవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలో నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టీపీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ధరఖాస్తు ప్రక్రియ ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు పెండింగ్‌లో లేకుండా మొత్తం త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. షాట్‌ఫాల్‌లు వున్న 580 ధరఖాస్తులను ఎల్‌టీపీ లాగిన్‌కు పంపి సంబంధిత దరఖాస్తుదారుడికి ఎల్‌టీపికి సమాచారం ఇవ్వాలన్నారు. వారంతా సమన్వయం చేసుకుంటూ వీలైనంత వేగంగా ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. 478 మంది ధరఖాస్తులదారులకు ఫీజు చెల్లింపు సమాచారం ఇవ్వాలన్నారు. ధరఖాస్తులు వచ్చిన లేఅవుట్‌లకు సూ త్రప్రాయ లేఅవుట్ నమూనా (ఇన్‌ప్రిన్సిపాల్ లేఅవుట్ ప్యాట్రన్ ఐపీఎల్‌పిలు) రూపొందించాలని అదేశించారు. ధరకాస్తు దారులకు సంబంధిత ఎల్‌టీపిలకు సంప్రదించి ప్రక్రియ పూర్తిచేసుకునేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జీ సిటి ప్లానర్ వై వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.